క్లుప్తంగా

పరీక్ష తేదీలు ప్రకటించాలి


మాట్లాడుతున్న శివకుమార్

కమలాపురం: పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన కమలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షలకు తేదీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2022 నవంబర్ 28న 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఇందులో 92వేల మంది అర్హత సాధించారని తెలిపారు.

ఆనందోత్సాహాలతో ఉగాది


రంగులు చల్లుకుంటున్న యువకులు

వల్లూరు: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను మండలంలోని ప్రజలు ఆదివారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పిల్లలు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఉమ్మడిగా డ్రమ్ములకు రంగులను కలుపుకుని చల్లుకుంటూ ఉత్సాహంగా వేడుకలను చేసుకున్నారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. పలు గ్రామాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సరంలో రాశి ఫలాలను గురించి తెలుసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపించారు. పంటల దిగుబడులు, ధరలు, వర్షాలు, రాజకీయాల స్థితి గతులను గురించి తెలుసుకోవడానికి ఉత్సాహం చూపారు. దుగ్గాయపల్లె, వెంకటాపురం వీవర్స్ కాలనీలో వసంతోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకొన్నారు.

పవిత్రతకు ప్రతిరూపం రంజాన్


బియ్యం పంపిణీ చేస్తున్న సుబ్బారెడ్డి


కమలాపురం: రంజాన్ పండుగ పవిత్రతకు ప్రతిరూపమని షిర్డీ సాయి రైస్ మిల్ యజమాని, మాజీ ఉప సర్పంచ్ తిప్పాయపల్లె సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం ఇందిమ్మకాలనీ, రైల్వే గేటు, బీడీ కాలనీకి చెందిన 60 కుటుంబాలకు ఆయన బియ్య పాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో పేద ప్రజలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం పుణ్యకార్యంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏటా పేద ముస్లింలకు బియ్యం బస్తాలు పంపిణీ చేస్తామని తెలిపారు. లక్ష్మీ మైసూరారెడ్డి, ఎర్రబల్లి సుబ్బారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు



చింతకొమ్మదిన్నె: మండలంలోని కొత్తపేట గంగమ్మ తల్లికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, గంధం, పసుపు, గాజులతో, పూలదండలు, వేపమండలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అభిషేకాలు, పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు అమ్మవారికి బోనాలు పట్టి, జంతు బలులు ఇచ్చారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఆలయ సమీపంలోని వీరభద్ర స్వామికి, ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు.

కరుణించవమ్మా..!


బండలాగుతున్న ఎద్దులు

పెండ్లిమర్రి: తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని మండలంలోని నందిమండలం గ్రామ సమీపంలో వెలసిన కొండ గంగమ్మ తిరునాల ఉత్సవాలు మూడవ రోజు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆకుపూజ, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూరాలతో మొక్కులు తీర్చుకున్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

కొండ గంగమ్మ తిరునాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు బండలాగుడు పోటీలను ఏర్పాటు చేశారు. పోటీలను ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి ప్రారంభించారు. బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. పోటీలో గెలుపొందిన ఎద్దుల యాజమానులకు ఆలయ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.

దేవుని కడప ఆలయంలో.. బీబీ నాంచారమ్మ భక్తులు

దేవుళ్లందరూ ఒక్కటే అనే మత సామరస్యాన్ని చాటారు కడప ముస్లింలు. మత సామరస్యానికి గడపగా నిలిచిన దేవుని కడపలోని వెంకటేశ్వరస్వామి ఆలయానికి ముస్లిం భక్తులు పోటెత్తారు. బీబీ నాంచారమ్మను తమ ఇంటి ఆడపడుచుగా భావించే ముస్లింలు.. ఉగాది పర్వ దినాన వెంకన్నను దర్శించుకుంటారు. ఇలా చేస్తే తమ కోరికలు తీరుతాయని వారి విశ్వాసం. అందులో భాగంగా ఇవాళ.. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు.


కొబ్బరికాయలు సమర్పిస్తున్న ముస్లిం మహిళలు

వేంకటేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు
నగరంలో ఉగాది ఉత్సవాలు

కడప కల్చరల్ : కడప నగరంలోని దేవుని కడప లక్ష్మీ వెంకటేశ్వరస్వామిని ముస్లిం భక్తులు దర్శించుకోవడం ఆచారంగా వస్తోంది. వెంకటేశ్వరస్వామి సతీమణి గోదాదేవిని ముస్లింలు బీబీనాంచారిగా పిలుచుకుంటారు. అందులో భాగంగానే ఉగాది రోజున.. అల్లుడైన వెంకన్నను దర్శించుకోవాలనే పూర్వకాలపు ఆచారంతో పెద్ద సంఖ్యలో దేవుని కడప ఆలయానికి వచ్చారు. స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆడపడుచు లాంఛనాలు ఇవ్వాలనే ఉద్దేశంతో స్వామివారికి టెంకాయలు కొట్టి, దర్శనం చేసుకున్నారు. స్వామి, అమ్మవార్లకు భత్యం, దక్షిణ సమర్పించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి, శఠ గోప ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయంలోని కంచి బంగారు బల్లులను తాకారు. కొబ్బరి కాయలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ముస్లింలు వరుసలో నిలిచి దర్శనం చేసుకున్నారు.

లక్ష్మీ, వేంకటేశ్వరుడికి పూజలు

ఉగాది పండగ సందర్భంగా కడప నగరంలోని దేవుని కడపశ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజాధికాలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు కృష్ణమోహన్, తివిక్రమ్, కృష్ణ భట్టర్ స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు చేసి అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉగాది ఆస్థానం నిర్వహించారు. ఉత్సవమూర్తులను కొలువుదీర్చి తిరుమల–తిరుపతి దేవస్థానాల ఆగమ శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్‌భట్టర్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.

ఉగాది పచ్చడి వితరణ

కడప ఎడ్యుకేషన్: ఉగాది సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) ఆధ్వర్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఆదివారం ఉగాది పచ్చడి వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కొండారెడ్డి మాట్లాడుతూ జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశం అందరికీ అందించడమే షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకట్రామిరెడ్డి, ఆర్టీసి సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లలిత, నాగరాజు, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, పగడాల బాలకృష్ణుడు, రెడ్డయ్య, పీర్ల గంగన్న, శ్రీపతి కుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, రఘుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో

కడప కల్చరల్: కడప శిల్పారామంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శిల్పారామం పాలనాధికారి ఎస్.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సంప్రదాయ వేదికపై వేద పండితులు చక్రవర్తుల నాగాంజనేయ శర్మ పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శిల్పారామం సందర్శకులకు ఉగాది పచ్చడి పంచిపెట్టారు. నగరానికి చెందిన పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ, జానపద, సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు.

వారసత్వ సంపద.. సంప్రదాయాలకు నిలయం

కడప కల్చరల్: భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని తిరుమల–తిరుపతి దేవస్థానాల వేదిక్ యూనివర్శిటీ డీన్ డాక్టర్ రాజేష్‌భట్టర్ అన్నారు. స్థానిక మానస సమావేశ మందిరంలో భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వపరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది వేడుక జరిపారు. విజయ్ భట్టర్ పంచాంగ పఠనం చేశారు. కె.చిన్నపరెడ్డి, ఎ.వెంకటసుబ్బయ్య, డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, పోతుల వెంకట్రామిరెడ్డి, తదితరులు వేద పండితులు, సభ్యులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

శుభమస్తు ఆధ్వర్యంలో చలివేంద్రం

కడప కార్పొరేషన్: ఉగాది పర్వదినం సందర్భంగా శుభమస్తు షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. అన్నమయ్య జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య ముఖ్య అతిథిగా చలివేంద్ర ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వంద రోజులు మజ్జిగ వితరణ, 365 రోజులు మంచి నీరు అందజేయడం అభినందనీయమన్నారు. శుభమస్తు షాపింగ్ మాల్ యజమానులు బయ్యా వాసు, బయ్యా రవికుమార్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.రంగనాథరెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాఘవేంద్రవర్మ, గోపాల్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహంలో అన్నదానం

కడప అర్బన్: విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా హిమవర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసతిగృహ విద్యార్థులకు కడప ప్రకాష్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో అన్నదానం చేశారు. నబీకోటకు చెందిన తన్మయి వెల్‌నెస్ వరల్డ్ సెంటర్ యజమాని మడితాటి వీర బ్రహ్మయ్య సహకరించారు. ఈ కార్యక్రమంలో గుండ్లకొండ విజయలక్ష్మి, గుండ్లకొండ రవి, డీఎం.నాగులరాంప్రసాద్, పురుషోత్తం, వెంకట సురేష్ బాబు, ఎలక్ట్రిషన్ మధు, కరీమున్నీసా, సతీష్ పాల్గొన్నారు.


బస్టాండ్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఆపస్ నాయకులు


వేద పండితులను సత్కరించిన నిర్వాహకులు


చలివేంద్రం ప్రారంభిస్తున్న వెంకట సుబ్బయ్య


చిన్నారుల నృత్య ప్రదర్శన


అన్నదానం చేస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్రార్థనలకు ఏర్పాట్లు


ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

కమలాపురం: ముస్లింలు ఈద్–ఉల్–ఫితర్ పండుగను సోమవారం నిర్వహించుకోవాలని దర్గా–ఏ–గఫారియా, ఖాదరియా పీఠాధిపతి హజరత్ మహమ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి తెలిపారు. ఆదివారం రాత్రితో రంజాన్ మాసం ముగిసిందని, షవ్వాల్ నెల మొదటి రోజును ఈద్–ఉల్–ఫితర్ పండుగగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ముస్లిం రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో కలసి సంతోషంగా నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఈద్గాలో ఏర్పాట్లు సిద్ధం

కమలాపురం పట్టణంలోని ఈద్గాలో ఈద్ నమాజ్ ఆచరించడానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం గం.9.30 నిమిషాలకు నమాజ్ చదవడానికి అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశామని, 10 నిమిషాల ముందే ఈద్గా చేరుకోవాలని ప్రభుత్వ ఖాజీ నాసీర్ హుసేనీ తెలిపారు. అలాగే రైల్వే గేటు సమీపంలోని అక్సా నగర్ గ్రౌండ్ వద్ద 8.30 గంటలకు ఈద్ నమాజ్ ఆచరిస్తున్నట్లు హజరత్ తాహెర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపురం పెద్ద దర్గాలోని మసీదులో 10గంటలకు నమాజ్ చదివేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు దర్గా సెక్రటరీ, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ తెలిపారు.

నేడు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఈద్గా మైదానంలో చలవ పందిళ్లు, తాగునీరు తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రత్యేక ప్రార్థనల దృష్ట్యా ఉదయం నుంచి ప్రార్థనలు అయిపోయేంత వరకు ట్రాఫిక్‌ను నియంత్రించనున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.


ఇఫ్తార్ విందు: కడప నగరం షాహీ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు(దువా) చేశారు.
– రఫీ, సీనియర్ ఫొటోగ్రాఫర్

మసీదులు, ఈద్గాల్లో ప్రార్థన వేళలు

కడప కల్చరల్ : ముస్లిం సమాజం అత్యంత పవిత్రంగా భావిం చే ఈదుల్ ఫితర్ (రమజాన్) ప్రార్థనలకు కడప నగరంలోని ఈద్గాలు, మసీదులు సిద్ధమయ్యాయి. ఆయా మసీదులు, ఈద్గాలలో భక్తుల సౌకర్యార్థం ప్రార్థనల వేళలను నిర్ణయించారు. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

మసీదు/ఈద్గా పేర్లు
ప్రార్థనలసమయం

ఈద్గాలు

11:00 గంటలకు
మురాదియా ఈద్గా, దండు

10:30 గంటలకు
అమీనియా ఈద్గా, బిల్టప్

7:00 గంటలకు
అహలె హదీస్ ఈద్గా, తురకపల్లె
ఫైజ్ అబ్రార్ ఈద్గా, జమాల్‌పల్లె

7:30 గంటలకు
రిమ్స్ ఈద్గా, కొత్త రిమ్స్ వద్ద

8:30 గంటలకు
మునరుల్ హుదా ఈద్గా, జమాల్‌పల్లె

మసీదులు

6:30 గంటలకు
అహ్మదియా మసీదు, లో హియానగర్

6:45 గంటలకు
తయ్యబ్ కాలేజీ, రామరాజుపల్లె

6:50 గంటలకు
మహబూబ్ ఇలాహి మసీదు, మార్కెట్

7:00 గంటలకు
బగ్దాదియా మసీదు, షాహిపేట
ఏడురోడ్ల మసీదు, ఏడురోడ్లు
సలేహత్ మదరసా, వక్కలపేట
జియావుల్ బఖియత్, సోలాపుల్

7:15 గంటలకు
కాబా మదరసా, సాగర్ కాలనీ

7:30 గంటలకు
అల్‌బదీర్ మసీదు, శంకరాపురం
మక్కా మసీదు, బీడి కాలనీ
అన్వరుల్లా మసీదు, ఏ–1 నగర్
గఫ్ఫారియా మసీదు, ఏ–1 నగర్
మరియం మసీదు, అల్మాసగర్
బుఖారియా మసీదు, మురాదియా నగర్
ఏక్ మినార్ మసీదు, మరాఠీవీధి
మహబూబియా మసీదు, రైల్వేస్టేషన్ వద్ద

8:00 గంటలకు
అనస్ మసీదు, కో ఆపరేటివ్ కాలనీ
ఉమర్ ఫరూఖ్‌మసీదు, నిరంజన్ కాలనీ
నూరాని మసీదు, భాకరాపేట
ఖైమర్‌జీ మసీదు, షాహిపేట
షహమీరియా మసీదు, రవీంద్రనగర్
అబ్దుల్ సత్తార్ మసీదు, బెల్లంమండివీధి
అక్సామసీదు, నాగరాజుపేట
హంజా మసీదు, నాగరాజుపేట
అబుబాకర్ సిద్ధిఖి మసీదు, నెహ్రూనగర్
నాగూర్‌బాషా మసీదు, వినాయకనగర్
బురానుద్దీన్ మసీదు, చిలకలబావి వీధి
అంజదియా మసీదు, చాంద్‌ఫిరాగుంబద్‌వీధి

8:30 గంటలకు
అనస్ మసీదు, మున్సిపల్ మైదానం
గౌసే ఆజం మసీదు, గౌస్‌నగర్
మదీన మసీదు, అగాడి
ఉస్మాన్‌మసీదు, సైనిక్ నగర్
హౌస్ మసీదు, హౌజ్ స్ట్రీట్
నకాష్ మసీదు, నకాష్

9:00 గంటలకు
మదీన మసీదు, ఆర్కే నగర్
మదార్‌సాహెబ్ మసీదు, వినాయకనగర్
రాజాఖాన్‌బాగ్ మసీదు, బురాదీన్‌వీధి
సలీమున్నీసా మసీదు, సానియా మదరసా
నూర్‌మసీదు, మరాఠీవీధి
మహమ్మదియా మసీదు, ప్రకాశ్‌నగర్
మహమ్మదియా సిద్దిఖి, అక్కాయపల్లె
హజ్ హౌస్, చెన్నూరు
యతీంఖాన మసీదు, మద్రాసురోడ్డు

9:30 గంటలకు
మజ్జిద్‌యే నబవి, మృత్యుంజయకుంట
ధనమండి మసీదు, బీకేఎం వీధి
హబీబియా మసీదు, బళ్లారిరోడ్డు
బ్యాంకు మసీదు, జెడ్పీ వద్ద
హుసేనియా మసీదు, అగాడి
హషీం మసీదు, బ్యాంకు కాలనీ
రకీబియా మసీదు, మోచంపేట
మజ్జిద్‌యే అక్బర్, వైఎస్సార్ కాలనీ

10:00 గంటలకు
హుజ్రా మసీదు, రవీంద్రనగర్
మక్కా మసీదు, రవీంద్రనగర్
రోషన్ మున్వర్ మసీదు, జిల్లా కోర్టు ఎదురుగా
మహమ్మదియా మసీదు, రాజారెడ్డివీధి
అశ్రఫియా మసీదు, అఫ్సర్‌ఖాన్ కాలనీ
మహమ్మదియా మసీదు, రాజారెడ్డివీధి
ఇబ్రహీమ్ ఖలీలుల్లా (మర్కస్), హబీబుల్లావీధి
మద్దేఖాన్ మసీదు, చిలకలబావివీధి
సాబీర మసీదు, బిస్మిల్లానగర్
రహమానియా మసీదు, అశోక్‌నగర్
అల్మాస్‌పేట మసీదు, అల్మాస్‌పేట
బిలాల్ మసీదు, ఎన్జీఓ కాలనీ
అబు హురేరా మసీదు, కో ఆపరేటివ్ కాలనీ
జుమ్మా మసీదు, వైవీ స్ట్రీట్
మహమ్మదియా మసీదు, రాజారెడ్డివీధి

10:15 గంటలకు
అమీనియా మసీదు, పెద్దదర్గా

10:30 గంటలకు
యాకుబ్‌సాహెబ్ మసీదు, మద్రాసురోడ్డు
గుంతబజారు మసీదు, ఎన్టీఆర్ సర్కిల్

11:00 గంటలకు
నూరాని మసీదు, బుచ్చర్‌వీది
బహదూర్‌ఖాన్‌మసీదు, బీకేఎం వీధి

ఎండలో బండి జాగ్రత్త


ఆర్టీసీ బస్టాండు వద్ద ఎండలో పార్కు చేసిన ద్విచక్ర వాహనాలు

కడప కోటిరెడ్డిసర్కిల్: భానుడు నిప్పులు కక్కుతున్నాడు. సూర్యుడు ప్రతాపానికి జనం బేంబేలెత్తుతున్నారు. బయటికి రావాలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచే ఎండలు మండిపోతున్నాయి, మధ్యాహ్నం వేళయితే కాలు పెడితే చాలు ఒంటిలోని సత్తువంతా ఆవిరైపోతుంది. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కోసం మనం ఎలా జాగ్రత్తలు పాటిస్తామో వాహనాలను కూడా అలాగే కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. వాహనాలు ఎండలో గంటల సమయం ఉంచడం వల్ల రంగులు వెలిసిపోతాయని, పెట్రోలు ఆవిరయ్యే అవకాశం ఉంటుందని రవాణా రంగ నిపుణులు చెబుతున్నారు. వాహనాలకు ట్యాంకు నిండా పెట్రోలు పట్టిస్తే ఒక్కొక్కసారి పేలే ప్రమాదం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.

పెద్ద వాహనాలకు ఇలా

- కార్లు, లారీ, ఇతర భారీ వాహనాల విషయంలో రేడియేటర్లలో నీళ్లను తరుచూ తనిఖీ చేస్తుండాలి. నిర్లక్ష్యం చేస్తే ఇంజన్ ఫ్రీజ్ అయ్యే ప్రమాదముంది.
- రేడియేటర్లలో నీళ్ల కంటే కూలెంట్ ఆయిల్ వాడడం మంచిది.
- వేడికి ఇంజన్ ఆయిల్ తగ్గే అవకాశాలు ఉంటాయి. తప్పకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి.
- పెట్రోలు, డీజల్‌తోపాటు ఎల్‌పీజీ గ్యాస్ ద్వారా వాహనాలు నడిపే వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అటువంటి వాహనదారులు వేసవిలో గ్యాస్ కిట్‌ను ఉపయోగించకపోవడం ఉత్తమం.
- ఏసీ నిలబడాలంటే కారు అద్దాలకు క్లాత్ మ్యాట్స్ ఉండాలి.
- ఎండాకాలం పూర్తయ్యే వరకు భారీ వాహనాలకు కొత్త టైర్లు వాడడం మంచిది. లేదంటే దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో పాత టైర్లలో గాలి తగ్గిపోయి పేలిపోయే ప్రమాదముంది.

ద్విచక్ర వాహనాలకు రక్షణ ఇలా

- వాహనాలను ఎక్కువ సేపు పార్కింగ్ చేయాల్సి వస్తే చెట్టు నీడన గానీ, షెడ్లలోకవర్లు కప్పి ఉంచాలి.
- అధిక ఉష్ణోగ్రతతో టైర్లలో గాలి తగ్గిపోతుంది. తరుచూ గాలిని తనిఖీ చేయించుకోవడం మంచిది.
- పెట్రోలు ట్యాంకుపై మందపాటి కవర్ ఉండేలా చూసుకోవడం వల్ల కొంతమేర పెట్రోలు ఆవిరి కాకుండా చూడవచ్చు.
- వేడికి ఇంజిన్ ఆయిల్ త్వరగా పలుచబడి పోతుంది. సమయానికి ఇంజిన్ మార్చడం మంచిది.
- వేసవిలో పెట్రోలు ట్యాంకులో గ్యాస్ ఏర్పడే అవకాశం ఉంది. రాత్రి సమయంలో బైకును పార్కును చేసే సమయంలో ఒకసారి ట్యాంకు మూతను తెరిచి మళ్లీ మూయాలి.
- గాలిపట్టే సమయంలో అలసత్వం ప్రదర్శిస్తే టైర్ల మన్నికతగ్గుతుంది. తద్వారా పెట్రోలు ఎక్కువ ఖర్చయ్యే ప్రమాదముంది.
- వేసవి కాలంలో ద్విచక్ర వాహనాలపై దూర ప్రయాణం తగ్గించుకోవడం మంచిది.
- దూర ప్రాంతాలకు వెళ్లేటపుడు వాహనాలను వేగానికి, ఉష్ణోగ్రతలకు ఇంజన్ రెండింతలు వేడెక్కే అవకాశం ఉంది. అందుకోసం కొద్ది దూరం ప్రయాణించాక ఇంజన్ కాసేపు ఆపుకుంటే వాహన మన్నిక కాలం పెరుగుతుంది.

ఫుల్ ట్యాంకు చేయించరాదు

ఈ ఏడాది ఎండ తీవ్రత అధికంగా ఉంది. బైకులకు ఫుల్ ట్యాంకు చేయించడంతో పేలి పోయే ప్రమాదముంది. రెండు లీటర్లు పెట్రోలు పట్టించుకుంటే ప్రమాదం ఉండదు. ఒక వేళ బైక్ ఎండలో పెట్టాల్సిన అవసరం ఏర్పడితే ఏదైనా పొడవాటి బట్టను ట్యాంకుపై కప్పి ఉంచితే సరిపోతుంది. లేదంటే ఆయిల్ ట్యాంకర్ హీట్ ఎక్కి పేలే ప్రమాదముంది.
– అస్లాంబాషా, బైక్ మెకానిక్, కడప

ఎక్కువ దూరం ప్రయాణించవద్దు

ఎండలు ఎక్కువగా ఉండడంతో బైకు ఆయిల్ ట్యాంకులు పేలి పోయే ప్రమాదముంది. ముఖ్యంగా పెట్రోలు వేయించే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం, బైకును ఎండలో ఉంచడం కారణంగా ఈ ప్రమాదాలు అధికంగా జరుగుతాయి. బైక్‌ను మధ్యాహ్న సమయంలో నీడలో పార్కు చేయాలి. ఎండలో ఎక్కువ దూరం కూడా ప్రయాణించకపోవడం మంచిది.
– లయన్ పఠాన్ ఖాదర్‌బాష, బైక్ మెకానిక్, కడప